మహాసద్వయదోషరహితంబైన

నిరంజనచల సీసశతకము

ఇది,

శ్రీ శివరామదీక్షిత అచలగురు [illegible]లు


శ్రీ తోట సుబ్బారావుగారి శిష్యు[illegible]

బీసపు క్రిష్ణమ్మచే

రచియింపఁబడియె.

శ్రీ మద్దురు తోటసుబ్బారావుగారిచే

పరిష్కరింపబడినది.



రాయల్ ముద్రాక్షరశాలయందు,

ముద్రింపబడినది, తణుకు.

రిజిష్టర్డు కాపీరైటు] 1936 [వెల 0—6—0

పీఠిక.

శ్రీ మదఖండ భూతనిర్మితంబగు, యీభూమండల, బు సద్గురుల, సకల సుకవిజనాళికిన్ని, సకల నిగమాగమాంత రహస్య సార సిద్ధాంతులగు, మహానుభావు లందరకున్ను, యితర, సుకవిపుంగవు లందరికినేక, సాష్టాంగ వందనములాచరించి, చేయుంబడిన విజ్ఞాపనం బంతయు, చిత్తగించగలందులకు ప్రార్థించుచున్న దేమనగా!

ఈలోకమందునేక, గ్రంధము లనేకమతములవారలు వారివారి యభిప్రాయములకు తగినట్లుగ ప్రకటించియున్నారుగాని, మతములు విచారించిచూడగా, అహంబ్రహ్మాస్మిఅనే మహావాక్యములు నాలుగున్నా, మొదటకే బ్రహ్మమని, తనువుతోగలసి, భ్రాంతి, పలికినదే గాని యీ అనుగుణ సాంప్రదాయమునెరిగిన మాటగాదు, స్థూలసూక్ష్మ ద్వయమును బ్రహ్మమనే పల్కుటను విచారించిచూడగా, వడగండ్లు పాత రేసినట్లు, కట్టెలులేని నిప్పున్నట్లు, ఎండమావుల జలములున్నట్లు, వాయుపురుషుడున్నట్లు, అద్దములోరూపమున్నట్లు, ఆకాశమున పుష్ప మున్నట్లు, జలమందుసూర్యుడున్నట్లు, గొడ్రాలికి బిడ్డయున్నదన్నట్లు గాను, పరిపూర్ణ పరబ్రహ్మమందు, యీజంగమాస్థావర జడాజడ ప్రపంచమనే యెరుకను, ఐక్యమనుట, స్వప్నములో సిరి, సంపద, యెంతనిజమో, నీటిపై బుగ్గ యెంతనిజమో అనగా ఆవర్ణయుండుట చేతను బుగ్గఅన్నాము. ఆవర్ణలేకపోతే ఏమి అనుటకులేదు. గనుక అనుటయే భ్రాంతి ఈభ్రాంతిలేనిదే బ్రహ్మమని మద్గురుతోటసుబ్బయ స్వాములవారివల్ల నేనువిని యిట్లువ్రాసినాను. గాన ముముక్షులైన మహాత్ములు యిందు తప్పొప్పులు సవినయముగాదిద్ది ననానందింప జేయుదురని ప్రార్థించుచున్నాను.

ఇట్లు విధేయుడు,

బీసపు క్రిష్ణమ్మ.

శ్రీ సద్గురోభ్యోనమః

నిరంజనచల సీసశతకము.



కం. ముందుగ సద్గురుమూర్తికి
వందనమొనరించి పిదప, వరకవులకున్
అందముగ మ్రొక్కి వేడెద నే
సందున,లే నెరుక, సందీడుటకున్.

సీ. శ్రీగురుచరణముల్, చిత్తంబులోనుంచి,
సీసశతక మొకటి, చేయబూని,
నాగురువు చెప్పిన, నయమైన యీబోధ,
నాకుదెలసినదంత, నేను వ్రాస్తి,
తప్పులున్నను వాట్ని, దయజేసి మీరంత,
ఒప్పులుగ దిద్దుడీ, వాంచదీర,
తల్లిదండ్రులు యిలను, తనయులుతప్పులు,
దిద్దినట్లుగ, మీరలివి, దిద్దవలయు,

గీ. గురుకరుణచేతనీ, గోప్యమెరిగి,
పరిపూర్ణబోధ, నిజ, పద్ధతనుచు,
స్తిరముగా వ్రాయబూనితీ, దివ్యపదవి,
అచలగురువర్య, అలతోట సుబ్బనార్యా.

సీ. వందనంబులుమీకు, వరగురుచంద్రమా,
బందరపురవాస, భ్రాంతిరహిత,
సాష్టాంగ దండములు, సాగిలిబడి మ్రొక్కి,

శ్రీగ్రమా మీదివ్య, చరణములకు,
వేగమీపదములకు, వేడుకతో(మ్రొక్క,
వేదుచుందును, పరమ, వేత్తలనుచు,
శ్రీమించు మీదివ్య, చరణాబ్జములుసేవ,
గావించి మ్రొక్కెద, కరుణజూడు,

గీ. ప్రదమ మంత్రార్థమునుదెల్పి, భ్రాంతిదీర్చి,
ద్వితీయ మంత్రార్థమునుదెల్పు, దేహరహిత,
తృతీయ మంత్రార్ధమున జగము, తుదకులేదు,
అచలగురువర్య అలతోట సుబ్బనార్యా. 2

సీ. మొదట విష్ణుకిమ్రొక్కి, ముదముతో సూర్యునకు,
యాజ్ఞవల్కికిమ్రొక్కి, సమంచితముగ,
జనక సుకులకుమ్రొక్కి, జన్మరాహిత్యమో,
సాందీపులకుమ్రొక్కి, సందివీడ,
శ్రీకృష్ణునకుమ్రొక్కి, చిత్తశాంతినిబొంద,
అర్జునోద్ధవులకుమ్రొక్కి, అందమలర,
శ్రీధరస్వామికిని, శివరాములకుమ్రొక్కి,
సహజముగ కంజలూరప్పయ్య, చరణములకు

గీ. పరశురామ సీతారామస్వామికి, ప్రణుతిజేసి,
భాగవత క్రిష్ణదేశకుని, భక్తితోను,
కోర్కెలేనట్టి కూర్మావ, దూతగొలతు,
అచలగురువర్య అలతోట సుబ్బనార్యా. 3

సీ. ఆదిగాగలయట్టి, అచల సిద్ధాంతులకు,
మోదముతో పలుమారు, మ్రొక్కినేను,
వ్రాయబూనితి గ్రంథ, రత్నమొక్కటినేడు,

వేయనేల, పరమ, వేత్తలెల్ల,
తప్పులున్ననువాటిన్ని, దయచేసి యిందులో,
తప్పులుదిద్దుడీ, తక్షణము నే,
చిన్నవాడనయ్య, శాస్త్రజ్ఞానము నెరుగ,
ఉన్నదున్నట్లు జెప్పెద, నూహజేసి,

గీ. వేషభాషలు లేనట్టి, వేత్తలార,
పరమసూచనజేసెటి, భక్తులార,
అచలపరిపూర్ణ సిద్ధాంత, అయ్యలార,
యిందుగల తప్పులేమున్న, వేగదిద్దవలయు. 4

సీ. వేదాంత రహస్యముల్, మోదంబుతో గాంచి,
సాధనాతీతులగు, సాధులార,
ద్వందరహితమునెరిగి, ముందుగా గురునిచే,
పొందు రహితముజేయు, పూజ్యులార,
తారక సాంఖ్యంబు, తరచుగానవిమెల్ల,
తీరెరింగిన తత్వ, ధీరులార,
సకల విద్యలనెల్ల, సంపూర్ణముగ నెరిగి,
సాక్షి వర్జితముజేయు, సరసులార,

గీ. సకల మతములెరిగిన, సుకవులార,
యిట్టివారెల్ల గూడీయున్నట్టి సభకు,
వందనముజేతు నా, నందముగను ॥అ॥ 5

సీ. తప్పులెంచకండి, తత్వజ్ఞానమునెరుగ,
తత్వంబు దెలియుటకు, దారియిదియె,
వంకలెంచకోండి, వాదభేదముగాదు,
వాంచలు లేనట్టి, వస్తువిదియె,

గాదేమిలేదని, కడద్రోయబోకండి,
గాదలు లేనట్టి, ఘనమునిదియె,
చిత్రముల్ లేవని, చికాకుపడవలదు.
చిత్రముల్ లేనట్టి, చిత్రమిదియె,
గీ. బ్రాంతేమియుగానట్టి, బ్రహ్మమిదియె,
సుఖదుఃఖములులేని, సూత్రమిదియె,
పలుకు భావంబుగానట్టి, పద్ధతిదియె ॥అ॥ 6
సీ. అందముగ చందస్సు, పొందికేమెరుగను,
ముందుగా మీపాద, పూజగాని,
ఎతిగణపేసలు, మతినెన్నడెరుగను,
సతతంబు మీపాద, సేవగాని,
గణయుక్తిభావముల్, ఘనశబ్దమెరుగను,
ఘనమగు మీపాద, కరుణగాని,
అక్షరసౌజ్ఞ, ముచ్చటెమెరుగను,
సత్యమా మీపాద, సేవగాని,
గీ. కవిచాతుర్యంబు, ఘనముకోసముగాదు,
సవినయంబగు మీపాద, శరణుకొరకు,
గాని, వేరొండుగాదు, కరుణజూడుదేవ ॥అ॥ 7
సీ. యోగముల్ జేసిన, వదలవు బ్రాంతులు,
ముద్రలుజూచిన, ముక్తిలేదు,
లక్ష్యార్థములువల్లనిజ, లక్షణముదెలియదు,
సాక్షివల్ల జన్మ, చిక్కబడదు,
ఆననంబులువల్ల, ఆశలువిడువవు,
వేషమొల్లనుమాల, మెరుగలేదు,
ధారణాధియోగ, ధర్మమెరిగినగాని,
కారణరహితమున్, గానలేదు,

గీ. కడకు యోగంబులన్నియు, గట్టిపెట్టి,
పరిపూర్ణ గురుకరుణ, బడసినేని,
బంధ మోక్షంబులేనట్టి, భావమొసగు ॥అ॥ 8

సీ. మంత్రలసుపాట, మర్మంబులెరిగిన,
మనసు లేకపోదు, మాయవిడదు,
ముద్రలస్యద్రష్ట, మూలమని జూచిన,
బద్రమవదు యెరుక, భ్రాంతివిడదు,
యమసమధారణ, నీమమెరిగినగాని,
స్వామిగాదుయెరుక, చచ్చుగాని,
నవఖండయోగముల్, నమ్మిజేసినగాని,
నయముగాదు యెరుక, నాశమవును,

గీ. భ్రాంతిలేని గురుకరుణ, బడయకున్న,
కాంచలేనట్టి ఘనమును, గనుటసున్న,
అట్టి పెనుమాయ జగమును, బుట్టుచుండు ॥అ॥ 9

సీ. యెరుక పరిపూర్ణముల్, యేర్పాటుగనుదెల్పు,
గురునిజేరి ముక్తి, గొనగవలయు,
త్రివిధదీక్షలు, త్రివిధ ప్రసాదముల్,
త్రివిధ మంత్రార్థముల్, దెలియవలయు,
చతుర్విద తనువులు, చతుర్విదశిశూశ్రిష,
చతుర్విద ధర్మముల్, దెలియవలయు,
తెలిసి తెలియనట్టి, తెలివి యేమిటోగాని,
తెలివిచేతను ముందు, దెలియవలయు,

గీ. ఉండిలేనట్టి యునికిని, యెరుగవలయు,
పలుకు బావంబుగానట్టి, బ్రహ్మమున్ గానవలయు,
ద్వందముల్లేని గురుకరుణ, పొందవలయు ॥అ॥ 10

సీ. ఆత్మనిశ్చయ పరు, డతిగోరస-సార,
కడలి దాటగలేక, కష్టపడుచు,
పటుతరంబుగ బ్రహ్మ, భావంబుదెలియక,
దేశదేశములెల్ల, దిరుగుచుండె,
పురములెల్ల దిరిగి, పుణ్యావశముచేత,
గురునిగాంచి ముందు, గురుతువిడచి,
బోదజేయుము పుణ్యా, పురుష మాబోట్లకు,
సాధనాతీతమగు, సత్యమేదో,

గీ. అనుచు శిష్యుడుబలుక, అపుడు గురువు,
సాధనల్ ఎప్పుడసత్యమనుచు,
దెల్పి అటుపైని, నిజమును, తేటపరచె, ॥అ॥ 11

సీ. మొదట అచలముదెల్పి, ముదములో మెరుకను,
విశదపరచెదనీకు, వినుముశిష్యా,
ముందుజేసినయోగ, పొందువిడచితివేని,
పొందుపరచెదనీకు, పూర్ణబోద,
మనస్సులో మర్మంబు, మరిలేకజేసితె,
మరణజననబాధ, మానిపోను,
ఆమీదయెరుకనే, అనుమానమునులేక,
తీసివేయువిధము, తేటపరతు,

గీ. నామాట మనస్సందు, నమ్మితేను,
పనిబూని చెప్పెద, పరమపదవి,
అనుచు దేశకోత్తములు, ఆనతిచ్చె ॥అ॥ 12

సీ. అంతవారలు మీర, లనుచు నామదిలోను,
చెంతజేరితిమీపద, సేవకొరకు,

చేరినందుకు నాకు, సేవింపదగునట్టి,
యా కీ జెప్పియునాకు, ముక్తినొసగు,
మీాయంతజ్ఞా దినిలోపల,
నెనెందుగనలేదు, నేటివరకు,
యీనాటికికనాకు, యిటుల ప్రాప్తంబాయె,
సాటిలేనట్టి మీాదివ్య, శరణాయుగము,

గీ. అనిబల్కిన శిష్యుని కపుడుగురుడు,
చెప్పెదను వినవోయి, శిష్యరాయ,
విశదపరచెద పరమార్థ, విమలదృష్టి ॥అ॥ 13

సీ. పనిబూని యీావెరుక, పద్ధతంతయునీకు,
దెల్పి పరిపూర్ణమును, తేటపరతు,
మదిలోనునామాట, మరిసమ్మియుంటేను,
అనువైన బోధనీ, కందజేతు,
చెంచలత్వముమూని, శాంతమతినిబూని,
చింతలేనిగురుని, చెంతజేరి,
వన్నెలన్నియులేక, వున్నవస్తువునెరిగి,
యెన్నినయెరుకను, చున్నజట్టె,

గీ. తిరుగుమరుగులులేని యీా, తీరుగనిన,
అబ్బును పరిపూర్ణ, మపుడునీకు,
దబ్బరైపోవు నీజగము, తక్షణమునే ॥అ॥ 14

సీ. అతిరహస్యమైనట్టి, అచల సిద్ధాంతంబు,
మనుజు లెవ్వరైన, మాపు రేపు,
మనస్సులో నిజమని, మరువకదలచిన,
తమపూర్వ కర్మముల్, తరిగిపోను,

అనుమాసముంకేను, అతికష్టసాధ్యంబు,
అహాములేనిమార్గ, మదియుగాదు,
సనకాది మునులెల్ల, సత్యమని మదినమ్మి,
కడకు మోక్షముజెంది, కొంచవదలి,

గీ. సత్యసమరసాది, శాంతమతికి,
నిత్యమై యున్నట్టి, నిలకడనిరి,
వట్టిమాటలకది వశముకాదు ॥అ॥ 15

సీ. నేనుమేనులుగాక, నిండున్న దేమిటో,
నేనుమేనులుయని, నేననగ దేమొ,
బట్టబయలదియు, బాధలేమెరుగదు,
దానియందున జగము, నేనులేము,
పుట్టుగిట్టులులేని, పూర్ణమనయేమిటో,
పూని దెల్పుమునాకు, పుణ్యపురుష,
అట్టిదాన్నిముందు, అచలమందురు బుధులు,
అందున జగమెరుక, ఎందులేదు,

గీ. కలకు మూలమేమి, గానరాదు,
నిన్ను నీవారీతి, నిశ్చయింపు,
నిశ్చయించిననీకు, నిజముతెలుసు ॥అ॥ 16

సీ. కలగనియు మేల్కాని, కలను వెతికిచూడ,
కలమేల్కావందున, గానరాదు,
కలకు మూలమేమి, గనరాదుచూడగా,
కలయుకలైపోను, కల్లజగము,
కల్లనిగురునిచే, కలవివరముదెలియ,
కలయుకల్లైపోను, కలయులేదు,

నిరంజనచల సీసశతకము

కలయుగాని పరము, కలనెన్న డెరుగదు,
కల జగములందునది, కలయబోదు,

గీ. కల జగముగానిదె, ఘనముఅదియె,
కలయెరుక బయలుల, గాంచినెనుక,
కలలేక జేయుటే, ఘనులుబాట ॥అ॥ 17

సీ. శివజీవులును యెరుక, చిత్కళత్వంబెరుక,
స్త్రీపురుషులును యెరుక, సృష్టియెరుక,
పంచభూతము లెరుక, పంచాత్మలనుయెరుక,
పంచకోశము లెరుక, భ్రాంతియెరుక,
చతుర్వశాస్త్రము లెరుక, సకలదేహములెరుక,
సకలేంద్రియము లెరుక, జగము లెరుక,
సకలసృతులును యెరుక, సకలలోకము లెరుక,
సకలసురులును యెరుక, సకలమెరుక,

గీ. దేహిదేహములనేటి, దేహియెరుక,
సకలదేవత లెరుక, సాక్షి యెరుక,
యెరుకలేకపోతె, యేమిలేదు। 18

సీ. దేహేంద్రియము లెరుక, దేహి ను యెరుక
వర్ణధర్మము లెరుక, వసుధ యెరుక,
జననమరణము లెరుక, సంకల్పమన యెరుక,
జగజ్జాలము యెరుక, జనన మెరుక,
సద్రూపమన యెరుక, చిద్రూపమన యెరుక,
సత్తుచిత్తులయందు, సాక్షి యెరుక,
పలుకు బావంబెరుక, బలుచిత్రములు యెరుక,
పంచవర్ణాలు యెరుక, ప్రకృతి యెరుక,

గీ. తను వెరుక, లన యెరుక, తత్వ మెరుక,
సుఖదుఃఖములు యెరుక, సూక్ష్మ మెరుక,
చిన్నెవన్నెలు యెరుక, చిత్రి మెరుక॥ అ॥ 19

సీ. విద్యావిద్యలు యెరుక, యిల సౌఖ్యమన యెరుక,
ప్రణవనాదము యెరుక, ప్రజ్ఞ యెరుక,
[illegible] యెరుక, బంధమోక్షము యెరుక,
సంతోషములకిదిమూల, బలము యెరుక,
[illegible]ములన యెరుక, యిల బ్రాంతులన యెరుక,
[illegible] యెరుక, యిచ్ఛ యెరుక,
చింతసంతోషములు, చింతలనన యెరుక,
[illegible]సులకుమూలమ్మై, దనరు యెరుక,

గీ. [illegible]మేల్కొలు [illegible], గాంచు [illegible],
స్వార్థచింతలు యెరుక, సూరలు యెరుక,
బయలు[illegible] దిప్పు[illegible], భ్రాంతి యెరుక॥ అ॥ 20

సీ. అన్ని వస్తువులందు, అమరి యుండిన యెరుక,
వెన్న గా వేరనుచు, పలుకు చుండు,
వున్న బయలను దెలసి, యూహించనేరక,
యెరుక బ్రహ్మంబని, యెగిరి పడును,
మూడు మూర్తులకౌట, మూలమైన యెరుక,
బ్రహ్మంబు నేనని, భ్రమయుచుండు,
తనువు యందున యుండి, తలపోయు చేగాని,
తనువు విడచి యెరుక, తా నిల్వబోదు,

గీ. మెనోన్నవిచ్చితాలు, యీ యెరుకవింత,
వున్నగాన్నిలేదని, యూహాజేసి,
పన్నగాను మెరుక, బ్రహ్మమనును ॥ అ॥ 21

సీ. యెరుకవల్లఘనుని, ఏమేమిగలిగెనో
మెరుకదేనివల్ల, యెరుగునయ్యా,
మెరుకవల్లఘనిని, యెల్లయుగలిగెను
మెరుకలేకపోతె, యేమిలేదు,
యెరుకలేనివాగు, ఎవ్వరుగలరయ్యా,
మరుగుతెల్లదెల్పు, గురువరేణ్య,
యెరుకమరుపులురెండు, యెరుకవల్లనుగలిగె,
యెరుకతనువాయెనూ, మరుగుపలికెను,

గీ. యెరుకమరుపులు, రెండు, యెరుకవేను,
యెరుకనాశమొందు, నెరిగినెనుక,
యెరుకతోనెజగము, యేర్పాటుగలిగె ॥అ॥ 22

సీ. పాపపుణ్యములుచే, ప్రవర్తించును యెరుక,
భ్రమచేతయెరుకను, భ్రాంతిపడెను,
యెరుకయనినను యెరుకె, మరుపుయనినను యెరుకె,
దేహియనినను యెరుకె, దేహమెరుక,
గురుతుసాక్షిజ్ఞప్తి, స్మరణయనినను యెరుకె,
మరి చలాచలములీ, మాయయెరుక,
హాంకారమనయెరుక, అంతఃకరణము యెరుక,
సంకల్పమన యెరుక, సకలమెరుక,

గీ. చిత్తంబు మనను, యీజీవుడెరుక,
సంకల్పమిచ్చు, సందేహమెరుక,
అంతఃకరణముయెరుక, అవని యెరుక ॥అ॥ 23

సీ. తల్లిదండ్రి యనసేను, తనకు సతియనసేను,
తనపుత్రులనసేను, తనువునేను,
యిలబంధువులునేను, యిహపరంబులునేను,
విదినిషేధము నేను, విదితముగను,
కనుల రెంటికి నడుమ, ఘనజ్యోతియనసేను,
గగనాకాశముయందు, గాలినేను,
దశనాదములునేను, దశనామములునేను,
దశవాయువులునేను, ద్వయమునేను,
గీ. యిలహోమములునేను, విశ్వమేను,
జగద్భ్రాంతియునేను, జగమునేను,
యిట్టియెరుకకు మూల మెరుకనేను ॥అ॥ 24

సీ. మాయచేతను గలిగె, మదహంకారంబు,
మాయచేతను మాయ, మహత్తుగలిగె,
మాయచేతను గలిగె, బ్రహ్మాదిమూర్తులు,
మాయచేతను సురలు, మునులుగలిగె,
మాయచేతను గలిగె, మరివేదప్రగులును,
మాయచేతను, మండలములుగలిగె,
మాయచేతనుగలిగె, మరిజీవ శివులన్న,
మాయచేతను భ్రాంతి, మహిమగలిగె,
గీ. మాయదెలియ మాయ, మాయమవును,
మాయలేనిదె పరిపూర్ణ భావమగును,
మాయ లేనిదివున్న, మాయనున్న ॥అ॥ 25

సీ. తేలికగు భావమున, తెలిపెదను వినవోయి,
తెలివిజగము, బయిలు, తేటపడగ,

మెరుకసాక్షి, సహా మేకమని బల్కిన,
పలుకు గానరాదు, బయిలునెచట,
ఐగువన్నెలుగలసి, అయిన తనువందున,
అమరినద్రెష్టను, అచలమనిన,
పలుకు యందున పలుకు, పలుకుచుండునుగాని,
పలుకు తనువునువిడచి, పలుకులేదు,
గీ. పలుకు తనువుగలసి, పలుకులయ్యె,
మొదట నాపలుకులకు, మూలమేది,
ఉత్త బయిలందు యీపలుకు, వృత్తదేను ॥అ॥ 26

సీ. మాయపుట్టుకుదెలియ, మరియుబ్రహ్మాదులకు,
వశముగాదననరుడు, వశము తెలియ,
మెరుగుదునని తాను, వదురచుండుటేగాని,
మెరిగిన మెరుక, తానేమిలేదు,
వదిరియిటుల తాను, వచ్చిపోవుటేగాని,
వసుధ భ్రాంతితనకు, వదలలేదు,
అరమరలులేనట్టి, అచలగురుమూర్తిచే,
ఆత్మరహితము తెలియక, అందబోదు,
గీ. గనుకయిదిజూచి మదియందు, కినుకవలదు,
అనుదినంబును గురుచరణ, మాశ్రయించి,
అహంలేనిమార్గ, మందవలయు, ॥అ॥ 27

సీ. ఎండమావులతీరు, నుండునేనను మెరుక,
వెతికిచూడగాను, యేమిలేదు,
మూలమేమియులేదు, మేలుగాదుమెరుక,
సాలిగూడు విధముచచ్చుగాని,

అనలేమియునులేదు, నాయనునాత్మరూపంబు,
అగ్నికట్టెలయందు, అమరినట్లు,
ఘటములోగగనంబు, గానవచ్చినట్లు,
గాలిలోదీపంబు గలిగనుండు

గీ. జలబింబములుతీరు, జగముజూడ,
బట్టబయిలందు, యీనామెరుకపుట్టతుదకు,
చచ్చుగాని మాయచిక్కబడదు ॥అ॥ 28

సీ. తేనెరుకనిజమందు, తానెట్లుగలిగెనన,
తగవినుము, చెప్పెద, తప్పకుండ,
పుట్టుగొడ్రాలుకు, బిడ్డపుట్టినయట్లు,
పుట్టెననిరిమెరుక, పుడమియందు,
మొద్దులురాజ్యంబు, పలినట్లుగాను,
పుట్టెననిరిమెరుక, పుడమియందు,
రజ్జుసర్పభ్రాంతి, రంజల్లుచున్నట్లు,
పుట్టెననిరిమెరుక, పుడమియందు,

గీ. దారుచోర భీతి, దనరినట్లు,
మృగజలభ్రాంతిచే, మృతినొందినట్లు
పుట్టెననిరిమెరుక, పుడమియందు ॥అ॥29

సీ. రూపమొక్కటిలేదు, సాక్షిగాఆత్మకు
నేనునేననుచుండు, మేనునుండి
కర్ణరంధ్రమునుండి, ఘనశబ్దములువినుచు,
మాటలువినునట్టి, మాయనేను,
హృదయమంతటనుండి, వాయురూపముచేత,
స్మరిశనెరుగునట్టి, సూక్ష్మమేను,

అమరంగ పావలో, అగ్ని రూపము చేత
జ్యోతియై వెలిగేటి, స్వరూపు నేను,

గీ. జలతత్త్వము నాలుకను, జలగుచుండు,
భూతత్త్వమీరీతి, ఘ్రాణమందు నాసికమున,
కాంచచేతనుండి, గంధమెరుగు, ॥అ॥ 30

సీ. లేనిది పెనుమాయ, లేనినిజమందున,
లెక్కలుగలిగెనో, యోగమందు,
గగనపుష్పంబులు, కలసంతోషమును,
వెతికిచూడ నెందున, గానట్లు
నాటికేళమునందు, నయముగా సలిలంబు,
గలిగినట్లుగ, జగముగానిపించు,
దారునందునఘనము, భ్రాంతిదోచినట్లు,
బయిలందు యిదివుట్ట, భ్రాంతిదోచె,

గీ. ముక్తియుండునసరజతంబు, చూచినట్లు,
యుండమావులజలము, యుండినట్లు,
ఉత్త బయిలందు, యీజగము, ఉండునట్లు, ॥అ॥ 31

సీ. తొలకరివానలో, మెరుపుతీరుగా,
పొలుపుగానిల్లందు, బుగ్గతీరు,
అలసూర్యబింబంబు, జలమునందున్నట్లు,
బయలందు యిదివుట్ట, భ్రాంతితోచె,
తనకుమూలముచూడ, తల్లిదండ్రులుగాని,
వేరెయొక్కటిలేదు, వెతికిచూడ,
తనవలెవారి తలిదండ్రులుగాని,
గనజన్మస్థలమొకటి, గానరాదు,

గీ. కనరానిమాయను, సూన్యమనగఁ దగును,
కనవచ్చెబయిలును సూన్యమనుటతగదు,
కనుగొనలేదెరుక, గనమువందు, ॥అ॥ 32

సీ. రాకపోకడలేదు, యాకమందెన్నడు,
రాకపోకడలెల్ల, నాకుగలవు
లేనినారాకడ, లేకెల్లుదోచునన,
వడగళ్లువానలో, వచ్చినట్లు,
వచ్చునుబయిలందు, వాలాయముగమెరుక,
వచ్చిహెచ్చితుదకు, చచ్చుచుండు,
చచ్చిపుట్టేటిమెరుక, నిశ్చమేలాగాను,
నిశ్చయమువలె, యిటనిలువబోదు,

గీ. తొమ్మిదితొట్లలు తోలుతిత్తునుండి,
తనువునేగానని, తలపోయుచుండు,
తనువువిడచిమెరుక, తానిలుచుటెట్లు, ॥అ॥ 33

సీ. అదిగనుకయీమాయ, అచలమెన్నడుగాదు,
అహమునుబుట్టించు, దచలమెపుడు,
అహముపుట్టకముందు, అంతటున్నదిబయిలు,
అహముపరిపూర్ణమని, అనుటయెట్లు,,
నీరన్నములుగలసి, నిఖిలలోకములాయె
నీటిపై బుద్బుదాకారముగను,
అన్నమెుల్లనుజీవు, డైన తనువందునఁ
అచలంబుగలదని, అనుటయెట్లు,

గీ. తేనెరుకనిజమందు, లేదుయనక,
యెరుకబ్రహ్మంబని, యితరలెల్ల,
పలికినపలుకులివియెల్ల బ్రహ్మమగునె, ॥అ॥ 34

సీ. [illegible]తుల గనంబమ మందు మేనులో
దండిమ యను, [illegible]చి ద్రవ్యమనుచు
పలికెన వాక్కె భ్రాంతి, యధికంబగును
పాపంబు ష[illegible]మ, పలుకుపలప
మూర్ఖులలోపల, సాధ్యములు [illegible],
సాధ్యముల్ సమము, స్త్రీయంజోతిగలుగు
[illegible]లలో[illegible]చి, అపలమని దాన్ని,
సుద్ధ మెరుక [illegible]యని, సిద్ధులనిరి,

గీ. [illegible] తనువుంత, [illegible]మచుంచునుగాని,
[illegible] మెరుక, తానిలువపెచట,
[illegible]నెప యుగనుక, పిలవబోను ॥అ॥ 35

సీ. [illegible] మ్ములుమాయ, [illegible]ల్పమ[illegible]యు,
[illegible]ల [illegible]లుయు [illegible]యు, సత్వమందు,
[illegible]యు, దృక్కులన్నియుమా[illegible]యు,
[illegible]తి యు[illegible]ష్టి, [illegible]మాయ,
[illegible]యు, పంచముద్రలుమాయ,
పంచభూతసృష్టి, ప్రబల[illegible]యు,
సూర్యచంద్రాదులుమాయ, సురలు [illegible]యు,
తరుశైలమ్ముగ, తర[illegible]ములు[illegible]యు,

గీ. బ్రహ్మాది [illegible]మూర్తులు, [illegible]లుమాయ,
జలచరములును మాయ, [illegible]లమునందు,
నిజమందు యోగము తెలుపుమాయ ॥అ॥ 36

సీ. ముందు యు[illegible]యలంద, [illegible],
తనువుయందుసగలి[illegible], త[illegible],

పుష్పమున పరిమళము, పూనియుండునుగాని,
వసుధ పుష్పములేని, వాసనేది,
అద్దమందున బింబము, అసలలేకున్నట్లు,
అహము తనువందు, నావిధముగాను,
కర్పూరమునవిప్పు, కలసివెలిగినట్లు,
అహము తనువులురెండు, అంతరించు,

గీ. అంతెగాని యీమాయ, అచలమవదు,
తను మనసులీరీతి ధరణియందు,
పుట్టి చచ్చుచునుండు, పుడమి యెరుక ॥అ॥ 37

సీ. దమ్మైనైనను చేయు, దిమ్మగా యీతనువు,
సమ్మి చెడిపోవుట, న్యాయమగునె,
మేఘములసందున, మెరుపులీనుగాని,
ఎన్నడు నిజమందు, యెరుకలేదు,
బుడగనీళ్ళందున, బుట్టినట్లుగాని,
ఎన్నడు నిజమందు, యెరుకలేదు,
ఎండమావులజలము, యుండినట్లుగాని,
ఎన్నడు నిజమందు, యెరుకలేదు,

గీ. శశిబింబములు, జూడ జలమునందున్నట్లు,
నేను మేనులుజూడ, నీవిధముగాని,
ఎన్నడు నిజమందు, యెరుకలేదు ॥అ॥ 38

సీ. కాంచలేనిబోధ, గన గురుకృపచేత,
తెలిసినేని నిజము, తేటపడును,
అస్పదాత్మయందు, అతిక విశ్రాంతియు,
గలిగి చపలమెల్ల, గట్టిపోను,

ఆత్మ రహితముగనెరిగి, అటుపైన మెరుకను,
లేక జేయువాడు, నిశ్చలుండు,
గాని వేరొకవిధము, గనరాదు జన్మకు,
గురుమూర్తి దెల్పినా, గురుతుకన్న,

గీ. గురుమూర్తి దెల్పిన, గురుతుసున్న,
ఆవిధముగా గనుగొన్న, ఆత్మవిధుడు,
పునర్జన్మంబులన్, బొందడిలను ॥అ॥ 39

సీ. తానులేని మార్గంబు, తలపోయగాలేక,
తాను దేవుడనుచు, తలచుచుండు,
తానుదైవంబైతె, ధరణిలో దిరుగుచు,
సకల బాధలుబొంది, చచ్చుటేల,
చచ్చిపుట్టిన మెరుక, సాక్షియనవచ్చును,
దేవుడని నేనెట్లు, తెలియగలను,
దేముడుతానైతె, దేహబాధలుయేల,
దేహి దేహముగలసి, దేహమయ్యె,

గీ. దేహమొక్కటిలేదు, దేవునకును,
దేహమనిన ద్వయము, దేముడవదు,
మెరుక దేవుడనుట, మెందుకొరకో ॥అ॥ 40

సీ. గనముదత్రిలస్యముల్, గానవచ్చునుగాని,
ఘనుల మార్గముదెలియ, గనుటసున్న,
మాయ బ్రహ్మంబని, మాయజెప్పునుగాని,
మాయలేనిది దెలియ, మాయసున్న,
కదలికలేనట్టి, గనమును గనుగొన్న,
కదలికదానందు, గనుటసున్న,

సుఖదుఃఖములుపోని, సుస్థిరంబున కన్న,
సుఖదుఃఖములు లేకయు, నుండెడు నన్న,

గీ. రానిపోని దానందు నేనున్న,
అద్దమందున బింబ మనలను,
అట్టుల బయలందు గనుగొన్న, నాత్మనున్న ॥ఆ॥ 41

సీ. ఘటాకాశమని, పటమునాకాశమనిరి,
ఆకాశమున శబ్ద, మమరియుండె,
శబ్దమే బ్రహ్మమని, చెప్పుచుందురుగాని,
శబ్దంబు చెవియందు జేరియుండె,
వేదాంత బ్రహ్మంబని, వాదుచుందురుగాని,
వేదాంత నాసికమున నాడుచుండె,
వాక్కు బ్రహ్మంబని, వాదుచుందురుగాని,
వాక్కు నాలికయందు, వదగియుండె,

గీ. పృథ్వి బ్రహ్మమన కనుగొనగ, దూరియుండు,
బ్రహ్మ గలిసిన మేను, నా నిత్యసుఖనేమ,
బ్రహ్మంబు నేనను, భ్రాంతిగాద ॥ఆ॥ 42

సీ. చూడలేనుచీకటి, సూర్యునెదుటనిలచి,
కలమేల్కొన నటువలె, గానలేము,
ఏమిలేనికల, యెట్లురుగు మేల్కొను,
మేల్కొన్న కలయందు, మెలగలేదు,
కలమేల్కొలవలె, గన్పైలుయెరుకలను,
గాంచి కలయెరుకలను, గాంచవలదు,
కల నిద్రలోపల, గనలేదు మేల్కొను,
మేల్కొన్న నిద్రను, మేల్కొల్పలేదు,

గీ. [illegible] తెలియలేను, [illegible],
వెలిని కలలనొందినాను, [illegible].
[illegible], [illegible] ॥అ॥ 43

సీ. [illegible] వారలు, [illegible],
[illegible], [illegible],
ఉండదు [illegible], అసలు [illegible]
[illegible], [illegible],
[illegible] సత్యంబు, చపలాత్ములగు [illegible],
చపలగుణములు [illegible], [illegible],
[illegible] చదివి [illegible], దోష [illegible] కెల్ల,
[illegible], [illegible],

గీ. [illegible] మంచి బోధ,
[illegible] చపలాత్ముల కెల్ల, [illegible].
[illegible] కెల్ల, [illegible] ॥అ॥ 44

సీ. [illegible] తము, [illegible],
[illegible] గ్రంథములెల్ల, [illegible],
[illegible] సత్యమనుచు, [illegible],
[illegible], [illegible],
[illegible], [illegible],
ముందుగా [illegible], [illegible],
చపలగుణము [illegible], [illegible],
లేనిపను [illegible], నిత్యమదియు,

గీ. అహం బ్రహ్మమనిపల్కు, నద్వయితిబలికె,
శక్తి బ్రహ్మమని, శాక్తేయుబలికె,
ద్వయము బ్రహ్మమని, ద్వయితవాట ॥అ॥ 45

సీ. పశనాశకములువిని, ద్వయరహిత మదియని,
లస్యమందున మనసు నాటియుంద్రు,
చక్రిజ్ఞాసంబందు, జేర్చియుందురు మనసు,
బుద్ధిని పాంసందు, పూనియుంద్రు,
యోగమభ్యాసమున, వచియింపుచుందురు,
మంత్రములుకొందరు, మరిగియుంద్రు,
ఆందరందరుమనసు, అన్నివిధములనుండు,
నీవదినమ్మకు, నిజముగాదు,
గీ. ముద్ర లదికమనుచుకొందరు, మురియుచుంద్రు,
మాయ అదికమనుచు, మరికొందరనుచు,
భజన బ్రహ్మంబని కొందరు, భ్రమయుచుంద్రు ॥అ॥ 46

సీ. మొదటేమి లేనెరుక, మోక్షభ్రాంతిచేత,
యోగముల్ జేసిన, వాంఛవిడదు,
దేవుణ్ణి దెలియుటకు, దేహరహితుడైన,
దేశికులు దెల్పక, తెలియబడదు,
ఆశ అనిమెటిమాయ, అడవిని తెగటార్చ,
గురుమంత్ర మనిమెటి, గొడ్లిగాక,
వేరెయుపాయము, వెతకినగనరాదు,
వేల్పులకు, నేవేళ మ్రొక్కనేని,
గీ. గానదేవుణ్ణి నినునీవు, గనుటసున్న,
దేవుడిట్టివాడని, దేశికులు దెల్పకున్న,
తెలియబడదనిరి యీనిజము తేటగాను ॥అ॥ 47

సీ. కనులు రెండుమూసి, గనముగా త్రికూట,
భూమధ్యమున బుద్ధి, పొందుపరచి,

తిన్నగా వీక్షించ, దివ్యతేజముగలదు,
బట్టబయలదియని, ప్రాజ్ఞులనిరి,
తనువులేకపోతె, తానెందుగనరాదు,
తనువుతోబోవునని, తెలియపలయు,
యెన్నితనువులువచ్చి, యేగినప్పటికైన,
వున్నబయిలునుదెలియ, వుల్లక్కి-యెరుక

గీ. యెరుకపోయినేని, యేర్పాటులేదు,
నిండంతటున్నదే, నిజకేవలాత్మ,
అనుభవము గానరాదు, అచలమందు ॥అ॥ 48

సీ. తననుతాగనిన, మోక్షం, బనిరి జనులుగాని,
నమ్మబోకామాట, నెమ్మనమున,
బట్టబయట తనను, బాగుగావరికింప,
యెరుకుంపటకు చోటెంచులేదు,
తననుంచె నదిగనుక, తనవు యెరుకలు రెండు,
గనుపించుటకులేదు, గనమునందు,
తనకుతాగనరాదు, తలపగా యీమాయ,
తలపు బ్రహ్మంబని, తలచరాదు,

గీ. తన నుంచె నదిగనుక, తనకుతానె,
యెంతోవింతగనుండె, అంతలోను,
వచ్చిపోవును, జగము, వార్తయిదియె ॥అ॥ 49

సీ. పంచవన్నెలయిన, భవనంబు యిందులో,
మించి బ్రహ్మకళయు, మెరయుచుండె,
అట్టి జ్యోతినిముందు, ఆత్మరూపంబుగా,
దెలిసినేని నిజము, తేటపడును,

సాంఖ్యయోగ మెఱిగి, సకలేంద్రియంబులను
సంచరించుచున్న, సాక్షి నెఱిగి
సకల యోగధర్మ, సారమెల్ల నుగాంచి
మతకులాచారముల, మర్మ మెఱిగి
గీ. గురుని హితబోధనల్లి, గురువు నెఱిగి
భావనాభావముల్, నభ్యసించి
యున్న వారికి పరమున్న పిధము దెలుసు ॥అ॥ 50

సీ. బింబమున్నను తనువు, అందముగ యుగజగము
బింబు జాతులు గలవు, వీరమన్యో
బింబమున్నను మృగ, బృందావనములు గలిగె
బింబమున్నను, క్రిమి కీటకములు
బింబమున్నను నరులు, పక్షి వర్గము గలిగె
బింబమున్నను తరుశిల, బృందమన్యో
బింబమున్నను జలము, జలచరములాయెను
బింబ చేతనుపంచు, బీజమన్యో
గీ. బింబ తనువింద్రియము, బృందమెల్ల
అందముగ యుండెనెల్ల, ఆనందుగలిగె
తెలియ వశముగాదు. దేశికులు దెల్పుచున్న ॥అ॥ 51

సీ. సర్వకారణభూతుడను, సర్వ వ్యాపకుండును
సర్వ భూతాంతరాత్మ, సర్వజ్ఞుడగుచు
సర్వశక్తిమయుడు, స్వయంప్రకాశుడై
సర్వకార్యకారణ ప్రపంచ, సమూలకారణుడగుచు
సత్యప్రజ్ఞానము, స్వయంబులనన్నిగను
విచిత్రసృష్టి నాయె, వెలయుచూయు

శక్తిమహాత్మ్యవలన, చిజ్జడంబులుగలిగె
చిత్తనగ తనువెరుక, చిత్రమిదియె
గీ. భూతసమిష్టి సూక్ష్మశరీర యోగంబువలన
విరాటుయదియని, యోగియనును
పంచదశి శ్లోకమిందులకు, ప్రమాణమగును ॥అ॥ 52
సీ. మంత్రమై తంత్రియై, మాయలకు మూలమై
మలినమై చలనమై, మగ్నమగుచు
హంకారరూపమై, హ్రోంకారనాదమై
మమకారమూలమై, మాయయగుచు
చిత్కళరూపమై, చిన్మయాకారమై
హ్రోంకారబ్రహ్మమై, వసుధయగుచు
త్రికూటస్థానమై, త్రివిధ భ్రమలోకమై
శుద్ధచైతన్యమై, సూక్ష్మమగుచు
గీ. చలనమై సూన్యమై, చపలమగుచు
బీజమై బిందువై, ప్రబలమగుచు
జననమరణమొందు, నెరుక జగములివియె ॥అ॥ 53
సీ. ఉత్తబయలునునీవు, ఉండజూచెప్పుడు
నిజమదేయని మదిని, నిశ్చయించి
నిజముగాదీయెరుక, నీవునేననియెరిగి
భావించగాయెరుక, బాసిపోను,
జీవభ్రాంతిచేత దేవపూజలుచేయ
దేహబాధలుతనకు తెరిపిగాదు
దేహభ్రాంతివదలి, దేవపూజలుమాని
తెలియవలయు బయిలును, తెలివిచేత

గీ. గురుపాదపద్మముల, గురుతునిలిపి
అన్నిమతములు చిన్నెలు, ఆత్మదెలసి
యెరుకలేనివాడయ్యా, పరమవేత్త ॥అ॥ 54

సీ. జనన మరణములేక, జగముకతీతమై
నిండున్నదంతట, నిత్యమదియె
జనన మరణములొంది, సకలబాధలచేత
జగమున్నదెరుగదు, సత్యమదియె
ఏవంక జూచిన, యెడసందులేకుండ
చక్రాయువలెనుండు, సత్యమదియె
యెరుకెన్నడునుగాదు, మరుపేమియునులేదు
జగములెన్నడుగాదు, సత్యమదియె

గీ. సగురుమూర్తి దెల్పెటి, సత్యమదియె
సగురు నెరుగనివారి, కసత్యమదియె
భ్రాంతిలేనివారిసాలి, బ్రహ్మమదియె ॥అ॥ 55

సీ. సామాన్యమునుగాదు, కామక్రోధములేదు
బాధలేమెరుగదు, బట్టబయలు
నామరూపక్రియ, నటనలేమెరుగదు
బాధలేమెరుగదు, బట్టబయలు
దానధర్మముగాదు, తపజపములునుగాదు
బాధలేమెరుగదు, బట్టబయలు
సగుణ జ్ఞానముగాదు, స్నానసంధ్యలుగాదు
బాధలేమెరుగదు, బట్టబయలు

గీ. వింతలేమెరుగదు యే, చింతగాదుబయలు
యెన్నివిధములు జూచిన, యెపుడుబయలు
వున్నదేమిలేక, వుత్తబయలు ॥అ॥ 56

సీ. క్రొపులుదువ్వదు, కాఫీలుత్రాగదు
మీసాలు వడిదిప్పి, మిట్టిపడదు
మతమేమియెరుగదు, మాయలకుఅందదు
మితిభోజనముచేత, మసలబోదు
నీతులుజెప్పదు, గాథలేమెరుగదు
వ్రాతలుదాియదు, రతులుగాడఁ
గొప్పలేమెరుగదు, గొడవేమిచేయదు
అప్పులు ఎగవేసి, అచలమనదు
గీ. కపటయుక్తి యెన్నడు, ఘనముయవునే
చపలగుణము లివియెల్ల సత్యమగునే
నిజమునెరిగినవారి కివియెల్ల, నీతిగాదు ॥అ॥ 57

సీ. మంచిచెడ్డలు రెంటి, మర్మంబుదెలియని
చెంచలాత్ములపొందు, జేయకీడు
ఓర్పులేక పెద్దలగాంచి, వాదించెటి
వంచనకారులకు, వచ్చుకీడు
తన గొప్పకోసము, దనరుచుండెటివాని
చెంతజేరిన నిజముగా, జెందుకీడు
యిలలోపలను నేను, వేత్తననుచు దిరిగ
వారిచెంతనుజేర, వచ్చుకీడు
గీ. మాటలు వహానేర్చి, మసలకీడు
మొద్దులనుజేరి, ప్రొద్దు బుచ్చకీడు
నీచులొద్దనుజేరి, నిల్వకీడు ॥అ॥ 58

సీ. వద్దువద్దుయికను, వారితోడనుచెలిమి
సర్పమున్న యిల్లుసాటి, యవును

దుష్టాత్ములనుజూచి, దూరమేగుటమేలు
చేరియుండిన తనకు, చేటుగలుగు
హంకారులయొద్ద, అణగియుండుటమేలు
అచ్చోటయేమన్న, హానికలుగు
క్రూరులతోపొందు, గూడకుండినమేలు
గుణము రద్దుగాదు, కూడదచట

గీ. మహాత్మజ్ఞులనుగాంచి, మర్మమెరిగి
సాష్టాంగ నమస్కృతుల్ జేసినేని
గుణము లన్నియుబోయి కుదురబడును ॥అ॥ 59

సీ. తీర్థయాత్రలుయెన్ని, తిరిగి సేవించిన
యెరుకనిత్యముగాదు, యెంచిజూడ
గంగనదులలోమునిగి, గాయిత్రిచదివిన
యెరుక నిత్యముగాదు, యెంచిజూడ
జడదారివై తాను, జగము దిరిగినగాని
యెరుక నిత్యముగాదు, యెంచిజూడ
మౌనమనుసుతాను, మాటలుమానిన
యెరుక నిత్యముగాదు, యెంచిజూడ

గీ. యాత్రలెన్నెన్ని దిరిగిన, యేమిలేదు
జాత్ర లెన్నిజేసిన, జగములోను
యెరుక నిత్యముగాదు, యెంచిజూడ ॥అ॥ 60

సీ. కనవచ్చెబయలును, అనబోకులేదని
కనవచ్చుమాయను, కాల్చివెనుక
లేదులేదన్నను, లేకపోదుబయలు
పోదుపోదన్నను, పోకుండదెరుక

నాకేదొ మూలంబు, నయముగా యిదిగాదు
నాకుమూలము దెలియ, నాకునేనె
వచ్చిపోవుటనిజము, వసుధగ్గైకొనినేను
రాత్రిపగలుతీరు, రయముగాను
గీ. చచ్చి పుట్టుటనిజము, జగముయెరుక
చచ్చిపుట్టిన యెరుక నిత్యమానె
మరుగులెల్లదెల్పు గురువరేణ్య ॥అ॥ 61

సీ. జలప్రవాహముచేత, జగములుముంచిన
జడియబోదుదాని, జతనమేమో
అగ్నిమంటలు పుడమి, ఆకాశమునమండ
జడియబోదుదాని, జతనమేమో
వాయువధికమై, వసుధవారధిగల్ప
జడియబోదుదాని, జతనమేమో
ఆకాశమునువచ్చి, అవనిపై బ్రాలంగ
జడియబోదు దాని, జతనమేమో
గీ. భూకంపమునువచ్చి, పుడమి క్రుంగినేని
అవనిలో జనులకు, హానివచ్చినగాని
జడియబోదు దాని, జతనమేమో ॥అ॥ 62

సీ. బ్రహ్మచర్యవ్రతము, ప్రజ్ఞచేజేసిన
మాయతనువు తుదకు, మట్టిపాలు
సన్యాసి యాశ్రంబు, సాధనల్ జేసిన
మాయతనువు తుదకు మట్టిపాలు
గృహస్థ ధర్మముల్, కోరిసేవించిన
మాయతనువు తుదకు మట్టిపాలు

పరమహంస ధర్మమున, బ్రబలుచుండినగాని
మాయతనువు తుదకు మట్టిపాలు

గీ. వానప్రస్థాశ్రమమున, వసుధకీర్తిబడయ
వాయుబక్షణజేసి, వనముదిరిగినేని
మాయతనువు తుదకు మట్టిపాలు ॥అ॥ 63

సీ. ఈశ్వరోపాసనల్ జేయు, వేత్తలకైన
వసుధలోపల భ్రాంతి, వదలబోదు
భగవత్ సంకీర్తనల్, బాడుచుండినగాని
వసుధలోపల భ్రాంతి, వదలబోదు
కాషాయ వస్త్రముల్, గట్టుకున్ననుగాని
వసుధలోపల భ్రాంతి, వదలబోదు
పెద్ద గడ్డాలుపెంచి. పేర్లుద్రిప్పినగాని
వసుధలోపల బ్రాంతి, వదలబోదు

గీ. జపగాయత్రముల్, తపముజేసినేని,
పద్మ యోగాసనములందు, బరగినేని
వసుధలోపల బ్రాంతి, వదలబోదు ॥అ॥ 64

సీ. గ్రంథముల్ చదివిన, కడతేరదీజన్మ
గురుమూర్తిదెల్పక, గురుతువిడదు
గడుచు మాటలచేత, కడతేరదీయాయ
దేశకేంద్రులు నిజము, దెల్పకున్న
అర్ధమెరిగినంత, అహమొదలగబోదు
ఆచార్యులువద్ద నిజము, నందకున్న
యుక్తులెన్నెరిగిన, వేత్తలుగాబోరు
సగురుమూర్తి సత్యంబు, జెప్పకున్న

గీ. గర్వరించుచు దిరిగిన, గుణము రద్దుగాదు
వేదార్థ మెరిగినంత వేత్తలగునె
కుచ్ఛితాత్ములకు యీనిజము, కుదురదెప్పుడు ॥అ॥ 65

సీ. సత్యమగు బయిలును, సత్యమని నమ్మిన
అసత్యమగు జగమందు, నిలువబోదు
క్షయరహిత మెరిగిన, సద్గురుని కృపచేత
నైతన్యముంచుటకు, చోటులేదు
హాంకార రహితమీ, అచలమని తెలిసితే
హాంకారవృత్తులు, అణగిపోను
తెలిసేటి తెలివికి, తెలియబడదీ బయలు
తెలివినేననియేటి, తెలివిగాదు

గీ. బాధలేని బట్టబయలులు, గనుగొన్న
బాదలనియేటి జగము, బాసిపోను
బాధలెన్నడుగానిది, పరిపూర్ణ భావమగును ॥అ॥ 66

సీ. అన్నమొల్లనుశుక్ల మరయంగగలిగెను
రసమువల్లను, రక్తంబుగలిగె
రక్తశుక్లముగలసి, రయముగతనునైయ్యె
మెరుకతనునందున, మేకమయ్యె
పున్నదిపరిపూర్ణ మెన్నివిధములుగన్న
సున్నసీమెరుకను జూచినేసి
మూలములేనెరుక, మురియకుయిదినమ్మి
నమ్మినాయీమెరుక, నాశనంబె

గీ. శుక్లమైజనకుని, జటరమందు
శ్రోణితముసగలసి, జననిగర్భంబుజొచ్చి

మారుహూపునజనియించె, పెనుమాయయిదియె ॥అ॥ 67

సీ. వస్తువులనేకములు, వనరంగపరికింప
బంగారిమొక్కటై, బరగినట్లు
కుమ్మరసారందు, కుండలనేకములు
మట్టియొక్కటై, బరగినట్లు
వస్త్రములుదారముకు, వసుధలోపలజూడ
ప్రత్తిచెట్టొక్కటై, బరగినట్లు
పాత్రిలుపరికింప, బలుచిత్రిముగనుండె
యిత్తడియొక్కటై, వెలయునట్లు
గీ. వినుమనగశాస్త్రములు, వెలయునట్లు
తనువులనేకమై, ధరయందుగనబడును
ఆత్మయొక్కటెచూడగ, అమరెనిటులు ॥అ॥ 68

సీ. నేననద్బ్రహ్మము, లేవిదిపెనుమాయ
మేనుజగములవలెను, మేదినందు
నేనుదానినిజూచి, నిజముగాదనిమదిని
మృగజలభ్రాంతిగా, ముందునెరిగి
లోకులాడినయట్టి, లోకూపుమాయని
దానికీబోదను, తగుననుచుప్రాప్తి
కలగనియుమేల్కాంచి, కల్వారించియుజూడ
కలలోనిపనులెల్ల, కల్లలెయ్యె
గీ. కనులజూడగకలయందు, గానట్లు
ఆత్మరహితముజేసినను, భవజ్ఞానులకును
కలవలెనెయీయెరుక, గానబడదు ॥అ॥ 69

సీ. యెరుకోశము లెరుగు, యెరుకభూతము లెరుగు
యెరుకతుద కేమిలే, కేగుచుండు

గురుమంత్రమెరిగిన, గురుతునిల్వగబోదు
పరిపూర్ణమదియని, బలుకుచుండె
వారితోడను చెలిమి, వలదుచేయుట యికను
వాంచలేనిమార్గ, మొదలకెపుడు
లేనికలదోచిన, లేనిచిత్రములన్ని
లేకెకలుగుచునుండు, యాకమందు

గీ. లేనికలమేలొకన్నను, లేనిచిత్రంబునేను
ఈరీతిబయిలునుజూడ, యిహముజగము
తానుతనచిత్రములు, తరిగిపోను ॥అ॥ 70

సీ. భయముయెందుకునీకు, బాధలన్నియుబాపి
సంరక్షణముజేయు, సద్గురుడుయుండ
అనుమానమికయేల, అన్నవస్త్రములకు
అన్నముకుఆచార్యులా, దరణయుండ
కాంచయేలనుయికను, కనకగృహములపైని
కాంచమాయనిదెల్పెగురుడు, కరుణతోడ
సందేహమికయేల, జన్మకడతేరుటకు
ఆత్మకడతేర్చ, ఆచార్యులుండ

గీ. పలుబాధలకు, భయముపడగనేల
విచారమేటికే, యిలను, సౌఖ్యములకొరకు
యిహపరములకుగురుకరుణ, వెలుగుయుండ ॥అ॥ 71

సీ. భాస్కరునిగాంచిన, బలుచీకటోయినట్లు
బయలుగాంచిన యెరుక, బాసిపోను

అగ్నిజూచిన చలి, అంతరించినట్లు
బయిలుగాంచిన యెరుక, బాసిపోను
రోగిమందుదినిన, రోగమోయినట్లు
బయిలుగాంచిన యెరుక, బాసిపోను
ధర మంచినీరోల్ల, దాహమోయినట్లు
బయిలుగాంచిన యెరుక, బాసిపోను

గీ. అన్నమొల్లను, ఆకలిదీరినట్లు
ధనమువల్లను దరిద్రము, బాసినట్లు
బయిలుగాంచిన యెరుక, బాసిపోను ॥అ॥ 72

సీ. రూపమొక్కటిలేదు, రూఢిగాబయిలందు
యెరుక యీరూపముల్, యెంచిచూడ
తలతిక్క తలవ్రాత, తలపేదిబయిలందు
యెరుకయందును గలవు, యెంచిజూడ
సంకల్పవికల్ప, జంకులేనిదిబయిలు
యెరుకయందును గలవు, యెంచిజూడ
జనన మరణమనియెటి, జాడ్యమెరుగదు బయిలు
యెరుకయందును గలవు, యెంచిజూడ

గీ. మరుపుసుషుప్తి, మరణంబుగాదుబయిలు
గాఢనిద్రసమాది మూర్ఛయుగాదు బయిలు
యెరుకయందున యీగుణము లెల్లగలవు ॥అ॥ 73

సీ. గురువులధికమాయె, గుణములుమొండాయె
ధనమునకు అమ్మేటి, ధర్మమయ్యె
వేదాంతమార్గము, హేమమైపొయ్యెను
మరి కల్లుసారాయి, మధుగమయ్యె

సత్యవంతులమాట, జనవిరుద్ధంబయ్యె
గడుచువారలమాట, గనమునయ్యె
నిజగురుబోధలను, నీటగలసిపోయె
దొంగబోధలుమంచి, సంగతయ్యె

గీ. కోతి కొమ్మపైనుండి, కోరలుజూపినట్లు
కుక్కదూరమేగి తిరిగి, కూచినట్లు
కుచ్ఛితాత్ములబుద్ధి యీవిధము కుదరదిలను ॥అ॥ 74

సీ. మచ్చికంబెతుకును, మరినీచరణములకు
నక్కలెదుకుచునుండు, బొక్కలకును
సునక మెతుకుచునుండు, సురదిముచ్చులకొరకు
కాకులెతుకును, మురుగును గంగకొరకు
మార్జాలమెతుకును, మరి మూషకములను
వెబిచారి స్త్రీపురుషు లీవిధముగానే
పందులెతుకుచునుండు, పరగడస్థలములు
చెడ్డనరకమునెల్ల, చెందుటకును

గీ. రక్తపానంబెతుకు, నయమొప్పపిడుదిట్లు
తగువులాడువాడు, తప్పులెతుకు
సాధుజనులకుయివియెల్ల, సంకటంబె ॥అ॥ 75

సీ. నామాటనీమదిని, నమ్మియీబోధను
సామాన్యమనబోకు, సత్యమిదియె
ప్రసిద్ధగురునోట, వేడ్కతోవినినను
పూర్వజన్మకర్మ, బాసిపోను
మొదటనిన్నుగాంచి, ముదముతోగురుమూర్తి
యేమిజెప్పెనోసిచెవుల, వేడ్కతోను

కామితార్థమునిచ్చు, గనమైనమాటది
అనుదినముమరువకు అంతరాత్మలోను

గీ. గుర్తులేనట్టిగురుబోధ, నెరిగినేని
మరణజననబాధ, మాని పరము
పదవినెరుగుటకు, మంచిబాటయిదియె ॥అ॥ 76

సీ. పరిపూర్ణమెరుకలు, బాగుగాశిష్యులకు
దెలియజేయువాడు, దేశికుండు
సందేహమునెమాయ, సంకల్పమునులేక
చక్కజేయువాడు, సత్యగురుడు
పదిరెండులోగల, భావంబుదెల్పి
పనిలపరుచువాడు, పరమగురుడు
పదియారులోగల, భావంబుయెట్టిదో
అదియుదెల్పువాడు, అచలగురుడు

గీ. మొదటిమంత్రము, అచలంబు అనుచుదెలియు
రెండోది యీమాయ, పొందికెరుగు
అట్లుదెల్పినవాడు, అతడె సద్గురువరుండు ॥అ॥ 77

సీ. ఈయుత్పత్తిబట్టబయిలేమిలేదని మదిని
ద్వాదశాక్షరి యెపుడు దలచవలెను
ఈమూలంలేని గుర్తెరిగె, శరీరమేమిలేదని యెపుడు
మరియు షోడశి, మదినిదలచవలెను
ఈకలదోచె శరీరం, ఏలాగొఆలాగె
పంచదశి యిటువలెను, బల్కవలెను
అనుదినంబు మదిని, ఆయాసమనకుండ
తప్పక యీమంత్రముల్ దలచవలెను

ఈయర్ధమును గనుగొన్న, యనుభవశాలి
పృధివందు మరిమరియు, పుట్టడికను
పుట్టుగిట్టుటలేని బట్టబయలుగాక ॥అ॥ 78

సీ. పరిపూర్ణబోధెరిగి, మరిశిష్యులకుదెల్పు
నట్టివార్ని గురువు, లనగదగును
గుణరహితమైనదే, గూడమని శిష్యులకు
చెప్పినట్టివాడు, సత్యగురుడు
పరిపూర్ణమిదిగో, పరిశోధనెరుకయని
నీకుజెప్పినవాడు, నిజగురుండు
ఈలాగుదెలసిన, యిదియె పరమార్ధమని
దెల్పినట్టివాడు, దేశికుండు

గీ. యింకొకటిలేదు, యీబయిలుకన్న
ఘనులు యీభావమున్, గనుగొందురెపుడు
అట్టివార్ని నిజగురుం డనగదగును ॥అ॥ 79

సీ. తనువుమనస్సు ధనము, తనగురునికొసగియు
శిష్యుడెప్పుడు సేవ, చేయవలెను
గురుపాద తీర్ధంబు, వరకాశిగంగయని
మదిలోనుభావించ, మరుగుదెలుసు
గురుడున్నపురమును, గురుజగన్నాధమని
మదిలోనభావించ, మరుగుదెలుసు
గురుని గనుగొన్నపుడు. హరి, దైవమతడని
మదిలోనభావించ, మరుగుదెలుసు

గీ. గురుభుక్తశేషమే, గురుపుత్రులకును
వరప్రసాదమని, యీవసుధనెవరు
నమ్మి భుజియించిన, నగుణులగును ॥అ॥ 80

సీ. యెరుకనే బ్రిమచేత, వేదనొందుచునున్న
శిష్యునిపరితాప మిాసృష్టిలోను
మాన్పినట్టివాడు, మరిగురుండనదగును
గాని యితరులెల్ల, కల్లగురులు
పొట్టకూటికొరకు, పొల్లుమాటలుజెప్పి
కాలమిాలాగున, గడుపుకొనుచు
తిరుగుచుందురు దేవ, బ్రిహ్మవేత్తలవలెను
వేషములు యీవిధము, వేసుకొనుచు

గీ. పులినిజూచినక్క, పులిరూపువచ్చునని
కచ్చుకచ్చులువలెను, గాల్చుకొనిన
పుచ్చి చచ్చుగాని, పులిరూపుగాదు ॥అ॥ 81

సీ. జపము తపములుజేసి, జనులుమెచ్చేటట్లు
చపలగుణములు, మనస్సు జారవిడచి
అపరమిత వేదాంత, అర్థములుజెప్పును
కపటశిష్యుడిట్లు, గనులువలెను
గురుడేగుదెంచిన, కుటిలుడైనశిష్య
డిటువలెను బలుకును, యెదురునిలచి
యెటుబోవుచున్నారు, యెప్పుడొచ్చెదరనుచు
మళ్ళిమిాదర్శనము, మాకుయెపుడొ

గీ. అనిబల్కి గురుమనస్సు, అదరినట్లు
మాటలాడుచు మనస్సు, మళ్ళించితుదకు
యిచ్చి పుచ్చుకొనుటలో, యిసుకుగలుగు ॥అ॥ 82

సీ. గురునితో వాదించి, గురునికెదురాడిన
నరునికీనిజబోధ, నలవిగాదు

గురుమాట చెవినిడక, గురునిందవినినను
నరునికీనిజబోధ, నలవిగాదు
గురుబోధ వినినెనుక, గురునిమరచున్నట్టి
నరునికీనిజబోధ, నలవిగాదు
గురుమర్మమెరిగియు, గురునిసింజించిన
నరునికీనిజబోధ, నలవిగాదు

గీ. గురుమంత్రమెరిగి, గురునికగుబడకయున్న
గురువాజ్ఞయిన్వనిడె, గురువుదైన
నరునికీనిజబోధ, నలవిగాదు ॥అ॥ 83

సీ. మనస్సుస్వాధీనంబు, ముఖ్యయోగంబని
మరల జన్మములేని, మార్గమెరిగి
మనసేంద్రియములు, మర్మమెల్లనుదెలసి
మాటలాడుచునున్న, చోటెరింగి
వాటముగ త్రివిదము కూటస్థానమెరిగి
మూటికవతల మాయ మూలమెరిగి
అట్టి మాయజ్యోతి ఆత్మరూపంబని
దెలిసినేని నిజము, తేటపడును

గీ. తెలియుటకు త్రిమూర్తులకు, వశముగాదు
స్థిరాస్థిరములు గురుడు దెల్పవలెను
గురుడుదెల్పనేని కుదురుపడును ॥అ॥ 84

సీ. పలుమారు మీపాదతీర్థ, ప్రసాదముల్
గ్రోలినవారికి, కొదువలేదు
మదిలోనుమీపాద, పంకజంబులుపూజ
మరువనివారికి, మరిలేదుజన్మ

ఏ వేళమీనామ, సంకీర్తనల్ బాడు
వాంచరహితమౌను, వారికెపుడు
అనయంబు మీకూపు, ఆత్మలోదలచిన
వారికొచ్చునుముక్తి, వదలికర్మ

గీ॥ మీరుజెప్పినమాట మరువకున్న
అనుదినము మీచరణ ఆత్మలోన
నమ్మిజేసినవానికి, నయముగలుగు ॥అ॥ 85

సీ॥ దేవుళ్ళు ముగ్గురు దేహమునగలరన్న
చెప్పరాదునిజము, చెడునుఅతడు
దేవుడౌ జీవుడే, దేహంబులేదన్న
చెప్పరాదునిజము, చెడునుఅతడు
తలచితే దేముడు, తనలోనుగలడన్న
చెప్పరాదునిజము, చెడునుఅతడు
కన్నులలోగలకాంతి, దేముడన్న
చెప్పరాదునిజము, చెడునుఅతడు

గీ॥ నాల్గురంగులపైన, నడినాళ్ళమందున్న
భ్రాంతిదెయ్యము నే, బ్రహ్మమన్న
చెప్పరాదునిజము, చెడునుఅతడు ॥అ॥ 86

సీ॥ నీవునేననియెపుడు, నిర్ణయించగబోదు
నిజబోదనెరిగిన, నిశ్చలుండు
పలుమారుయెరుకతో, పనులేమిచేయడు
పాపనాశనమైన, పరుడువాడు
ఆశయనియెటి పెద్ద, అడవిమార్గముబోదు
ఆశవిడచినట్టి, అమలుడెపుడు

అవుననికాదని, హంకారపడబోడు
అచలబోదెరిగిన, ఆత్మరహితుడెపుడు
గీ. రూపనామక్రియలు, రూఢమనిమెంచడు
రూపరహితము జేసినా, రూఢుడెపుడు
అట్టి పురుషుణ్ణి, అచలుండనదగును ॥అ॥ 87
సీ. కపటయుక్తులునేర్చి, ఘనులువద్దనుజేరి
వారితోడను బేధ, వాదమాడు
మాకుదెలిసినంత, మర్మంబుజగములో
మరియొకరులేదని, మాటలాడు
గురుమర్మమెరుగకనే, గురువులైశిష్యుల
జేర్చిబోదలుచేయు, చపలుడిట్లు
గురువనగయేమిటో, గురుతు తెలియగరాని
గురువులు జగమందు, కోట్లుగలరు
గీ. కల్లగురువులు పుడమిలో కొల్లలయ్యె
తర్కవాదములకు, దగులుకొనుచు తుదకు
దెబ్బలాడును దేవసురులవలెను ॥అ॥ 88
సీ. పసిమిత్తడినిజూడ, బంగారువలెనుండు
జూడగవాటిలువ, జాడవేరు
మంచిముత్యముజూడ, మరివెండివలెనుండు
జూడగవాటిలువ, జాడవేరు
కర్పూరముప్పును, కాంతియొకటైన
చెర్చించిజూడగ, రుసులువేరు
గన నెమలికుంచాదు, కన్నులున్నట్లుగా
నేత్రములువలెనందు, లీలలేదు

గీ. పురుషులలో పుణ్య, పురుషులాతీరుగా
వర్తింపుచుందురీ వసుధలోను
వారిజాడ తెలియ, వశముగాదు ॥అ॥ 89

సీ. అట్టి పురుషుడెన్నడు, అవునని కాదని
మదిచింతనొందడీ మర్మమెరిగి
సకలకార్యములందు, సమరసంబేగాని
యెక్కువ తక్కువలు, యెంచబోడు
వైరాగ్యమునుబూని, వదిలుండడేమియు
తనకులేనివియెల్ల, తగుల్కొనడు
బయలిట్టి దట్టిదని, పలుకబోడెన్నడు
తనలేమినెరిగిన, దైన్యశాలి

గీ. పగలురాత్రినంటని, పగదిగాను
అంబరంబుపృథివిని, అంటనట్టు
అందరిలోనుండు, అచలుడిట్లు ॥అ॥ 90

సీ. మొదట పరిపూర్ణంబు, ముదముతో శ్రీవిష్ణు
సూర్యునకుబోధించి, శుద్ధముగను
ఆమీదసూర్యుండు, అజ్ఞవల్కికి యీ
సత్యపదవినిదెల్పి, చక్కజేసె
అజ్ఞవల్కియుజెప్పె. అచలంబు జనకునకు
చలనంబులేనట్టి, చందముగను
జనకుండు సుకులకు, జన్మరహితముదెల్పె
సుఖదుఃఖములులేసి, సూచనిచ్చె

గీ. శ్రీసుకులుదెల్పిరి, శుద్ధపదవినిముందు
సాందీపమునికి యీ, సత్యనిష్ట
అనుమానమునులేని, అచలమనుచు ॥అ॥ 91

సీ. స్వర్గనరకములేని, మార్గంబుయిదిగన్న
స్వర్గనరకములన్నే, సంధివీడు
సాందీపమునివద్ద, చక్కగా యీఘనము
శ్రీకృష్ణుడును దెలసి, సిద్ధిబొందె
తరువాత రుక్మిణికి, తానుబోధించెను
మాటలాడనట్టి, మార్గముగను
అటుపైనయీబోధ, అర్జునోద్ధవులకు
చెప్పి యీమాయ, చప్పుడణచె

గీ. ఒద్దికతోయీఘనము, వుద్ధవులను
శ్రీదరులకునుజెప్పె సిద్ధపరచె
ముద్దు యిదియనుచును, మోదముగను ॥అ॥ 92

సీ. శ్రీధరస్వాములు, శివరాములకుయీ
చింతలన్నియుదీర్చి, చెంతజేర్చె
శివరామదీక్షితులు, క్షయరహితమునుదెలిసి
కంబలూరప్పయ్య, కాంచదీర్చె
కంబలూరప్పయ్య, కాంచరహితమునెరిగి
పరశురామ సీతారాముల, భ్రాంతిదీర్చె
పరశురామ సీతారాములు, పరిపూర్ణభావంబు
భాగవతుల కృష్ణదాసుకు, బోధపరచె

గీ. కూర్మావదూతకు ఆబోధ, కుదురపరచె
తోటసుబ్బనార్యులకు, ఆమాట తేటపరచె
పరిపూర్ణగురు, పరంపరముయిదియె ॥అ॥ 93

సీ. పరిపూర్ణగురుబోధ, పద్ధతియిదియెల్ల
సరసులై తేదీన్ని, చక్కగాను

వచ్చి దీన్నిజూచి, పరుసగాపరికించి
తెలివిచేతనుజూడ, తేటపడును
యెండనుయెండదు, యుండ నీడకురాదు
దండివానలకెల్ల, తడయబడదు
చెలియింపదగ్నికి, కలయదుగాలిలో
పృథ్వందు యెన్నడు, పుట్టబోదు
గీ. నదులు నిదులునుగాదు, నాశమవదు
తరుగు విరుగునులేదు, తత్వంబుగాదు
అట్టిదాన్ని పరిపూర్ణ మనగదగును ॥అ॥ 94

సీ. సత్యాసత్యముగాదు, సాక్షిరూపముగాదు
సగుణ నిర్గుణమనియెటి, సాజ్ఞలేదు
యెరుక మరుపులుగాదు, యేర్పాటుగాలేదు
యెరుకతాగాబోదు, యెప్పుడుబయిలు
ఆదిఅంతములేదు, ఆదారమదిగాదు
ఆదియనియెటి, ఆత్మ అదియుగాదు
సాధనేమియులేదు, సాకారమునుగాదు
సాధననియెటి మాయ, సరణిగాదు
గీ. ఆత్మగాదదియంతె, రాత్మగాదు
జగమెన్నడునులేదు, బయిలెపుడు జగముగాదు
నిజమందు జగమెపుడు, నిలువబోదు ॥అ॥ 95

సీ. సూపెన్నెడునులేదు, సుఖదుఃఖములుగాదు
సురులుమునులుగాదు స్మృతియుగాదు
హరిహరాదులుగాదు, హాంకృతియునుగాదు
సరసిజాక్షుడుగాదు, శశియుగాదు

తనువెరుకలనుగాదు, తత్వజ్ఞానము గాదు
తనువెరుకలనే మాయ, తనువుగాదు
వాద మెన్నడులేదు, బేధ మెన్నడులేదు
మోద మెన్నడులేదు, మోసబోదు

గీ. తలపులకందకే, తలపులేని దేదో
కలయు జాగ్రితనిద్రియు, గాని దేదో
సాక్షికందనట్టి సత్యమదియె ॥అ॥ 96

సీ. భక్తులమని మాయ, పాటలుబాడిన
భక్తినదియుగాదు, బ్రిమయెగాని
ఓంకారబ్రిహ్మమని, వాదుచుందురుగాని
ఒకటియున్నను, రెండోది, అప్పడెగలదు
పట్టిమాటలుచేత, వదురుచుండుటెగాని
గట్టిగాదుజగము, గనమునందు
పరిపూర్ణమనివెర్రి, పలుకులుపలికిన
పరిపూర్ణమదిగాదు, పలుకువలన

గీ. పుట్టుగిట్టుట లేనట్టి, బట్టబయిలు
పట్టిమాటలకిది వశముగాక
దట్టముగ నిండియున్న దే, తట్టజూడ ॥అ॥ 97

సీ. పంచభూతముగాదు, పంచాత్మలనుగాదు
పంచరంగులుగాదు, బ్రమయుగాదు
పంచకోశముగాదు, పంచాక్షరిగాదు,
పంచతన్మాత్రలబాృంతిలేదు
పలుకునపలుకదు, తలపులకందదు
పలుకుభావంబనె, పలుకుగాదు

చలివానయునుగాదు, చలనమెన్నడులేదు
శబ్దస్పర్శరూప, సమితిగాదు
గీ. పట్టువిడుపులులేనట్టి, బట్టబయలు
గుట్టు గురుమూర్తికరుణచే, గురుతునెరిగి
యెరుక లేనట్టివాడయ్యా, పరమవేత్త ॥అ॥ 98

సీ. త్రిపురంబులుగాదు, త్రిమూర్తులునుగాదు
త్రిగుణంబులుగాదు, తెలివిగాదు
త్రిపుటమధ్యంబు, దివ్యకాంతియుగాదు
దివ్యతిరుపతులెల్ల, దిశలుగాదు
త్రివిధశక్తులుగాదు, త్రివిధకళలునుగాదు
త్రివిధ భ్రాంతులుగాదు, త్రిపుటగాదు
త్రివిధలోకముగాదు, త్రివిధమంత్రముగాదు
త్రివిధకాంచలుగాదు, తిరుగబోదు
గీ. త్రివిధ గుణములుమాయ, తీరుగాదు
త్రిగుణరహితమైన, దివ్యపదవి
యాకమైయున్నదొక్కటి, తీరుగాను ॥అ॥ 99

సీ. నాల్గు తనువులుగాదు, నాల్గవస్తులుగాదు
నాల్గు దిశలునుగాదు, నడుముగాదు
నాల్గు స్మృతులునుగాదు, నాల్గురంగులుగాదు
నానార్థములుగాదు, నష్టమవదు
నాల్గాశ్రమములుగాదు, నవఖండములుగాదు
నాల్గువర్ణములుగాదు, నవబ్రహ్మమవదు
నేనుమేనులుగాదు, నేనెన్నడనరాదు
నేనుమేనులుమాయ, నిజముగాదు

గీ. నేనెన్నడునులేను, నిజమునందు
నేనులేనప్పుడు, నిత్యమదియె
నేనుమేనులుమాయ, నిజముగాదు ॥అ॥ 100

సీ. చతుర్విద తనువులు, చేతనాచేతనల్
బట్టబయిలకునెన్నడు, బుట్టలేదు
పంచభూతసమితి, ప్రబలమైనతనువు
బట్టబయిలకు మెన్నడు, బుట్టలేదు
షడచక్రములయందు, సంచరించెటిద్రేష్ట
బట్టబయిలకు మెన్నడు, బుట్టలేదు
మెరుకశరీరముల్, యేకమైనతనువు
బట్టబయిలకు మెన్నడు, బుట్టలేదు

గీ. రత్నమందునకాంతి, రంజిల్లుచున్నట్టు
తనువుయందున మెరుకిట్లు, దనరుగాని
బట్టబయిలకు మెన్నడు, బుట్టలేదు ॥అ॥ 101

సీ. చిత్కళ బ్రహ్మమని, చేదస్తమొదలితే
బద్రమగు పరిపూర్ణ, భావమపుడు
ప్రజ్ఞానబ్రహ్మమని, ప్రాంతులువీడితే
బద్రమగు పరిపూర్ణ, భావమపుడు
అయమాత్మ బ్రహ్మమని, ఆశలువీడితే
బద్రమగు పరిపూర్ణ, భావమపుడు
తత్వమసిబ్రహ్మమని, తలపులువదలితే
బద్రమగు పరిపూర్ణ, భావమపుడు

గీ. అహంబ్రహ్మమని, ఆశను హతముజేసినేని
మూల ప్రకృతిముందు, మృషజేసినేని
బద్రమగు పరిపూర్ణ, భావమపుడు ॥అ॥ 102

సీ. గురుమంత్ర మెఱిగిన, గురుపుత్రులకుబయిలు
వారికబ్బును నిజము, అడుగవలదు
గురువుజెప్పినమాట గురుతులో మఱువని
వారికబ్బును నిజము, అడుగవలదు
గురుడు హరుడనినమ్మి, గురుతునెడబాసిన
వారికబ్బును నిజము, అడుగవలదు
గురువు శిష్యులులేని, గురుగుహ్య మెఱిగిన
వారికబ్బును నిజము, అడుగవలదు
గీ. గురువు దర్శనమెప్పుడు, గోరుచున్న
గురుపాద కమలములు, గోరి మదియందుగొలుచుచున్న
వారికబ్బును నిజము, అడుగవలదు ॥అ॥ 103

సీ. క్షరమక్షరంబులు, సగుణనిర్గుణములు
సత్యమానత్యముల్, సత్తుచిత్తు
పాప పుణ్యంబులు, బంధమోక్షంబులు
జీవజంగంబులు, జడమజడము
జనన మరణంబులు, జ్ఞానస్వర్గంబులు
కారణకార్యముల్, గమనచలన
క్షేత్రజ్ఞక్షేత్రముల్, జీవదేహంబులు
మానాభిమానముల్, మంచిచెడ్డ
గీ. పురుషుండు ప్రకృతి, యొకమరుపు
యిట్టి ప్రకృతిద్వయము, గట్టిగాను
బట్టబయిలకుయెన్నడు, పుట్టలేదు ॥అ॥ 104

సీ. సత్యమైనిత్యమై, స్వయంప్రకాశమై
చైతన్యశూన్యమై, సదామలముగుచు

పరమైస్థిరమై, పరిపూర్ణమచలమై
శుద్ధమైబుద్ధమై, స్వతసిద్ధముగను
చూపులులేనిదై రూపముల్ గానిదై
వ్యాపకములేనిదై యాకముగను
దేహంబులేనిదై, దేహియనరానిదై
హంకారశూన్యమై, అచలమగుచు

గీ. ఖావ్యామైబ్రాంతియయూ, భోక్త గాక
మెరుకమరుపులులేనిదై, యాకముగను
నిండున్నదంతట, నిజపరిపూర్ణమరయ ॥అ॥ 105

సీ. పదిలముగయీసీస, పద్యముల్ వివరింప
పదులు పదకుండునై, గొనటికొరత
యిలలోనువవరైన, యిందుగలభావార్థ
మాచార్యకరుణచే, అనుభవమైన
వసుధలోపలవారి వార్తవివరించుటకు
వసుధీశ్వరునికయిన, వశముగాదు
వాక్కుచేవచియింప, వశముగాదెవ్వరికి
ఆత్మ తలపుకు అందరానిదసరి

గీ. గాన పరతత్వముల, సీసమాలయొకటి
ముదముతో జేసి, అర్పించి మొక్కినాను
కడుమోదమున, కరుణజూడు దేవ ॥అ॥ 106

సీ. అయిదుంగధరణిలో, యదువంశమునందు
అతిసత్యసమరసం, ఒలరుచుండు,
అట్టివంశమునందు, అతిభక్తినిరతుండు
పుణ్యవంతుడుగలడు, పుడమియందు

అలబీసపువారింట, అవతరించినట్టి
సన్న్యాసియనియెటి, సజ్జనుండు
అతనికికులపతి, అతిపవిత్రిగలదు
సన్నమాంబయనియెటి, సత్యవతియు

గీ. ఆదంపతులకుపుత్రుడై, అవనియందు
క్రిష్ణమ్మయనిపేరు, సృష్టినైతి
మీపాదములసేవ, మేలుగంటి ॥అ॥ 107

సీ. గురుపుశిష్యులరీతి, గురుతుగాపరిపూర్ణ
భావంబువ్రాసితి, భక్తులార
యెవరైనయీగ్రంథ, మాసాంతమునుగన్న
వారిపాపమువదలి, వచ్చుముక్తి
వినిన చదివినగాని, యిహమందుసౌఖ్యముల్
గలిగి పరిపూర్ణంబు, కడకుగాంచు
బాధలేనిబోధ, భావార్థమెరిగిన
వారివాంఛలుతొలగి. వచ్చుఫలము

గీ. తప్పకీ ధర్మంబు, తనమదికి తగిలినేని
పరిపూర్ణముతనకి, పట్టుబడియుతుదకు
హంకారమునువదలి, అచలుడగును ॥అ॥ 108

సీ. మంగళంబుమీకు మస్తకచంద్రిమా
మంగళంబుమీకు, మహాప్రకాశ
మంగళంబుమీకు, నూరివాక్కుసూన్యమా
మంగళంబుమీకు, మలినరహిత
మంగళంబుమీకు, మరిద్వంద్వనాశనా
మంగళంబుమీకు, సంగరహిత

[illegible]

మంగళంబు మీకు, పరిపూర్ణ సిద్ధాంతి
మంగళంబు మీకు, పరమపురుష

గీ. సత్యదానందరహిత, సర్వేశ మంగళంబు
మనస్సు తనువురహిత, జగదేశ మంగళంబు
పాపసంహార, పరిపూర్ణ మంగళంబు
అచలగురువర్య, అలతోట సుబ్బనార్యా.

ఇది శ్రీ శివరామదీక్షిత అచలగురు పీఠాధిపతులగు శ్రీ భాగవత
కృష్ణదేశిక ప్రభువులు వారిశిష్యులు శ్రీ వెంకటప్పయ్య
అనే కూర్మానంద స్వాములవారు, వీరిశిష్యు
లు శ్రీ తోట పున్నమాంబా సమేతు
లైన సుబ్బారావుగారు, వీరిశిష్యు
డు బీసపు క్రిష్ణమ్మచే రచియిం
పబడిన సకలవేదాంతాతీత
మగు నిరంజనాచల
సీస శతకము,
శ్రీ సుబ్బారావు గురువులవారి పాదార్పణమస్తు.
సంపూర్ణము.

రాయల్ ముద్రాక్షరశాలయందు,

ముద్రింపఁబడినది.

తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

[illegible]:—

[illegible]

[illegible]

([illegible])